బెల్లాన బహిరంగ సభలో స్వల్ప వివాదం

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం దక్షిణ దేవుడి సెంటర్ వద్ద బహిరంగ సభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎం పి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం బహిరంగ సభలో మాట్లాడుతుండగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన కు చెందిన ప్రచార రథాలు రాజా వారి కోట నుండి డీజే సౌండ్ పాటలతో దేవుడి ముందుకు వస్తుండగా సిఐ నాగేశ్వరరావు కోటలోని కి వెళ్లి డీజే సౌండ్లు తగ్గించాలని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కూటమి పచార రథాలు ను తూర్పు దేవుడి సెంటర్ వైపు మళ్ళించారు. సిఐ నాగేశ్వరరావు చోరవతో స్వల్ప వివాదం సద్దుమణిగింది. అనంతరం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు మాట్లాడారు.గత 15 సంవత్సరాల కాలంలో మంత్రి గా ఉండి నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారని ఎందుకు మీ ఓటు వేయాలని ప్రశ్నించారు . ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్ లు విజయం తధ్యమని అన్నారు.

కొండంపేటలో ముగించిన వైకాపా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-రాజాం: రాజాం అసెంబ్లీ నియోజకవర్గంలో వైకాపా తన ఎన్నికల ప్రచారాన్ని రాజాం మున్సిపాలిటీ పరిధిలోని 19 వ. వార్డు కొండంపేటతో ముగించింది. శనివారం మధ్యాహ్నం భారీ రోడ్ షో నిర్వహించారు. అభ్యర్థి డా. తలే రాజేష్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భారీ స్థాయిలో వైకాపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో ప్రతీ వీధిలోను రోడ్ నిర్వహించారు. గెలుపుపై వారు ధీమా వ్యక్తం చేసారు. భారీ రోడ్ షో కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. రాజాం టౌన్ ఓట్లు కీలకం అనే వాదన నేపథ్యంలో కొండంపేటలో నేతలు నిర్వహించిన రోడ్ ప్రాధాన్యత సంతరించుకుంది. కార్యక్రమంలో వైకాపా టౌన్ అధ్యక్షుడు పాలవలన శ్రీనివాసరావు, స్థానిక నాయకులు సలాది తులసిమాస్టార్, సలాది సతీష్, ముద్దన సత్యరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

దీరఫౌండషన్ అధినేత బొత్స సందీప్

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని దీరా ఫౌండేషన్ అధినేత డాక్టర్ బొత్స సందీప్ పులుపునిచ్చారు. బాడాం బాడాం గ్రామంలో చీపురుపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యన్నారాణకు, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేకర్‌కు మద్దతుగా ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సందీప్ మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గంనకు బొత్స సత్యన్నారాయణ ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి ఎంతో చేయటం జరిగిందన్నారు. పేదలు అభివృద్ధే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో లంచాలుకు తావులేకుండా పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఐదు సంవత్సరాలులో రాష్ట్రం యావత్తు అభివృద్ధి జరిగింది అన్నారు. వైసీపీ ప్రభుత్వం వలన మేలు జరిగింది అంటే వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కె వెంకటరావు, ఎస్ వెంకట రమణరాజు, బి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం నిర్ణయం ప్రజాస్వామ్య విజయం

ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్



విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కు సుప్రీం కోర్ట్ మధ్యంతర బెయిల్ ఇవ్వడం ప్రజాస్వామ్య విజయమని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.దయానంద్ అన్నారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో గోకపేట వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో సుప్రీం కోర్ట్ తీసుకున్న నిర్ణయంతో సత్యం గెలిచిందని అన్నారు. లిక్కర్ కేసులో అవినీతి జరిగినట్లు ఎటువంటి ఆధారాలు లేకపోయినా కేవలం అప్రూవర్ గా మారిన శరత్ చంద్రారెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన సిటింగ్ సీఎం ను అరెస్ట్ చేయడం దురదృష్టకరమని అన్నారు. దేశంలో విద్వేష పూరిత, నియంతృత్వ రాజకీయాలకు చెక్ పెట్టి ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు వచ్చిన అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని, ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్. కోట కన్వీనర్ పూసపాటి ప్రతాప్ వర్మ, సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, యువజన కన్వీనర్ మహమ్మద్ నయీమ్, కిలాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

99 మద్యం బాటిళ్ల తో పట్టుబడ్డ ఇరువురు వ్యక్తులు

విశాలాంధ్ర-వంగర: మండలంలో మరువాడ గ్రామ జంక్షన్ వద్ద 99 మద్యం బాటిళ్ళ ను టు వీలర్ తో తరలిస్తున్న ఇరువురు వ్యక్తులు పట్టుబడ్డారు. ఈ మేరకు ఏస్ ఈ బి సీఐ శ్రీధర్ తెలిపారు.పట్టుబడ్డ వ్యక్తులు పై కేసు నమోదు చేసి, టు వీలర్ ను స్వాధీనపర్చుకొన్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆ ఇరువురుకు 41 నోటీస్ లు ఇచ్చి విడుదలచేసినట్లు ఆయన పేర్కొన్నారు.

చీపురుపల్లిలో వైసీపీ భారీ ర్యాలీ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణం లో స్థానికులు వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపు ఖాయం చేయనున్నారు. ముఖ్యంగా నియోజకవర్గ మహిళలు చీపురు పల్లి పట్టణంలో ముఖ్యమంత్రి వైయెస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యన్నారాయణ, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ కి మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు కు ఓటు వెయ్యండి అంటూ చీపురుపల్లి పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో మహిళలు, పెద్దలు, యువకులు జై జగన్ అంటూ నినాదాలతో చీపురుపల్లి పట్టణం హోరెత్తింది, ఫ్యాన్ గుర్తుకు మన ఓటు అంటూ మారుమోగింది, కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మాజీ సర్పంచ్ మీసాల సరోజిని, కనకమహాలక్ష్మి చైర్మన్ ఇప్పిలి గోవింద, బెల్లాన పావని, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్స్, మహిళలు, యువకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసంబద్ధమైన ఆరోపణలు తగదు



విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం జిల్లాలో 19ఎమ్మెల్యే అభ్యర్థులు ఐదుగురు ఎంపి అభ్యర్థులు విస్తృత ప్రచారం చేయడం జరిగిందనీ, చంద్రబాబు నాయుడు పాలన జగన్ పాలన వ్యత్యాసం తెలిపామనీ విజయనగరం శ్రీకాకుళం డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తెలిపారు. ప్రచారంలో భాగంగా 3సిద్ధం సభలతో పాటు ముఖ్యమంత్రి సభలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. విజయనగరం లోని ఆయన స్వగృహంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం 99 శాతం మానిఫెస్టో అమలు చేయడం జరిగిందన్నారు. 2024మానిఫెస్టో తెలిపామన్నారు. సచివాలయం వాలంటీర్ వ్యవస్థలతో అవినీతి లేకుండా ప్రజలకు సంక్షేమం పథకాలు అందజేసామన్నారు. విధానాలు తెలిపి ఓట్లడగాల్సిన ప్రతిపక్షాలు ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తున్నారని ఆరోపించారు.లాండ్ టైట్లింగ్ యాక్ట్ విషయంలో సిఎంపై అసంబద్ధమైన ఆరోపణలతో భూములు లాక్కుంటారనే ప్రచారం సాగిస్తున్నారని చెప్పారు.

కూటమి అభ్యర్థి గెలుపునకు భారీ ర్యాలీ

విశాలాంధ్ర-డెంకాడ: గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు అయిన శనివారం తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజర్ సెక్రెటరీ కలిదిండి పాణిరాజు ఆధ్వర్యంలో ఎన్డీఏ అభ్యర్థి లోకం మాధవి విజయం కోసం మహిళా శక్తి పేరిట మహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు చాలా విలువైనవి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని ఎన్డీఏ అభ్యర్థి లోకం మాధవిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు తెలుగుదేశం మేనిఫెస్టో గురించి వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

-ప్రతీఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి
- జిల్లా ఎస్పి దీపిక

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. ప్రతీఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకొని, జిల్లాలో శతశాతం ఓటింగ్ నమోదుకు కృషి చేయాలని ఆమె కోరారు. జిల్లా ఎస్పి దీపికతో కలిసి, కలెక్టరేట్లో శనివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు చేసిన ఏర్పాట్లను వివరించారు. జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ అన్నారు. ఇప్పటికే 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి అయ్యిందన్నారు. మిగిలిపోయిన వారికి పోలింగ్ రోజున పంపిణీ చేసేందుకు బూత్‌ల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పిడబ్ల్యూడి ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఓటర్ గైడ్‌లను పంపిణీ చేశామన్నారు. 85 ఏళ్లు దాటిన వృద్దులకు, 40 శాతం వైకల్యం దాటిన విభిన్న ప్రతిభావంతులకు హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించామని, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది అందరికీ పోస్టల్ ఓటింగ్ కు అవకాశాన్ని కల్పించామన్నారు. జిల్లాలో సుమారు 15,62,921 మంది ఓటర్లు ఉన్నారని, 1847 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలను కల్పించామని తెలిపారు. ఇవి కాకుండా ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు, అవసరమైన కుర్చీలు ఏర్పాటు చేస్తున్నామని, బూత్‌లవద్ద వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లాలో 362 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని చెప్పారు. దివ్యాంగులు, యువత, మహిళల కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో డిస్ట్రిబ్యూ షన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, ఆదివారం ఉదయం నుంచే ఇవిఎంల డిస్ట్రిబ్యూషన్ ప్రారంభమవుతుందని తెలి పారు. ఎన్నికల సామగ్రిని తరలించేందుకు వినియోగించే వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన జాగ్రత్తలను తీసుకున్నామని, ఓటర్లు ఎటువంటి అనుమానాలను పెట్టుకోవద్దని సూచించారు. అంధుల కోసం బ్రెయిలీలో నమూనా ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాలవద్ద ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా బ్రెయిలీ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలవద్ద 716 వీల్ ఛైర్లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నామని, వివిధ వేదికల ద్వారా ఫిర్యాదులు స్వీకరించి చర్యలు తీసుకుంటున్నమని తెలిపారు. ఎంసిసి బృందాల ద్వారా నేటినుంచి మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు. జిల్లాలో 1136 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల తరువాత ప్రచారాన్ని ఆపివేయాలని స్పష్టం చేశారు. ఇంటింటి ప్రచారం చేసుకోవచ్చునని, ఐదుగురికి మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లను నియమించే అవకాశం కేవలం అభ్యర్థికి, లేదా ఎలక్షన్ ఏజెంట్‌కు మాత్రమే ఉందని చెప్పారు. పోలింగ్ రోజు మధ్యాహ్నం 3 గంటలు తరువాత పోలింగ్ బూత్‌లలో ఏజెంట్స్ మారేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో జిల్లాలో సుమారు 80 శాతం ఓటింగ్ నమోదయ్యిందని, ఈ ఏడాది మరింత ఎక్కువ నమోదు చేసేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్‌పి దీపిక మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, ప్రశాంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలను తీసుకున్నామని చెప్పారు. ఎన్నికల బందోబస్తుకు జిల్లా పోలీసులు, రాష్ట్ర పోలీసులతో కేంద్ర బలగాలను వినియోగిస్తున్నామని చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ప్రజల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు ఇప్పటికే పోలీసు దళాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, అవగాహనా సదస్సులను నిర్వహించామని తెలిపారు. ఎక్కడైనా ఏదైనా అనుకోని సంఘటన జరిగితే, కేవలం 5 నిమిషాల్లోనే అక్కడికి చేరుకొనే విధంగా ర్యాపిడ్ యాక్షన్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని లైసెన్సు తీసుకున్న తుపాకులను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని, పలువురిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఎన్నికల తనిఖీల్లో భాగంగా వివిధ చెక్ పోస్టులు, స్క్వాడ్ బృందాల తనిఖీల్లో ఇప్పటివరకు సుమారు రూ. 11.38 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహ పరికరాలు, వస్తువులను స్వాధీనం చేసుకున్నామని ఎస్‌పి వివరించారు. విలేకర్ల సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి హామీల పట్ల ప్రజలనుండి విశేష స్పందన

ఇంటింటి ప్రచారంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి అదితి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : ఎన్నికలు ప్రచారంలో చివర రోజు శనివారం విజయనగరం పట్టణంలో గల 45వ డివిజన్ కామాక్షినగర్, కృష్ణుడి కోవెల ఏరియా, కె.ఎల్.పురం, రామాలయం వీధి, రాజులకొలనీ ప్రాంతాలలో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి హామీల పట్ల ప్రజలనుండి విశేష స్పందన వస్తుందని , ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడగలిగే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ప్రజలు పూర్తిగా నమ్ముతున్నారని తెలిపారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకువెళ్లగలిగే నాయకుడు చంద్రబాబు అని, కావున ప్రజలందరూ కూటమికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. విజయనగరం ప్రజల కోసం ముషిడిపల్లి మంచి నీటి పథకం, నాగావళి చంపా వతి నదుల అనుసంధానం ద్వారా విజయనగరం ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని, కానీ ప్రస్తుత విజయనగరం లో ప్రజలు మంచి నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, సమస్య పరిష్కారం కోసం వైకాపా నాయకులు ఏమి చేయలేదన్నారు. గడిగెడ్డ రిజర్వాయరు పనులు తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రారంభిస్తే వైకాపా వచ్చాక ఆ పనులను గాలికి వదిలేశారన్నారు., ఇటువంటి ప్రజా ఉపయోగ పనుల గురించి ముఖ్యమంత్రికి వివరించే ధైర్యం స్థానిక ఎమ్మెల్యేకి లేదని, ఎప్పుడు ఆయన తన స్వంత వ్యాపారాలు, స్వలాభం కోసమే ఆలోచిస్తారని, బలవంతపు వసూళ్లు చేయడం, వ్యాపారం చేసేవారి నుండి వాటాలు తీసుకోవడం, లేకపోతే వారి వ్యాపారంలో చిట్ వేయాలని ఒత్తిడులు చేస్తారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ లో చేసిన అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేయడం, కొబ్బరికాయలు కొట్టడం తప్ప వీరు చేసిన అభివృద్ధి ఏమి లేదని, ఎన్నడూ లేని విధంగా ప్రశాంతతకు నిలయమైన విజయనగరాన్ని డ్రగ్స్ కు, గంజాయికి అడ్డాగా మార్చింది ఈ వైకాపా నాయకులు అని తెలిపారు. ఇప్పుడు ప్రజల ఆస్తులను దోచుకోవడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చారని, కూటమి ప్రభుత్వం రాగానే ఈ యాక్ట్ ను రద్దు చేస్తామని, మెగా డిఎస్సి విడుదల చేస్తామన్నారు. కాబట్టి ప్రజలందరూ విజ్ఞతతో అలోచించి మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేసే నారా చంద్రబాబు నాయుదుని ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడుని ఎం.పి. గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపిస్తే సూపర్ సిక్స్ పథకాలు అందజేస్తాం

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : టీడీపీని గెలిపిస్తే సూపర్ సిక్స్ పథకాలను అందజేస్తామని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి హామీ ఇచ్చారు. శుక్రవారం రాత్రి ఎస్.కోట మండలం పేదఖండేపల్లి, వీరనారాయణం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు అందరూ పూలతో ఎమ్మెల్యే అభ్యర్థి లలితకుమారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా తిరుగుతూ బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వం రాబోయే ఆవశ్యకత గురించి వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి లూటీ చేసాడన్నారు. మద్యం, ఇసుక కుంభకోణాలతో రాష్ట్రాన్ని దేశంలో అవినీతిలో ముందు వరసలో ఉంచాడని మండిపడ్డారు. మీ గ్రామాలకి సంబధించి ఏవైతే అభివృద్ధి పనులున్నాయో తారు రోడ్డు కావొచ్చు, ఇంటింటికి త్రాగునీరు పక్కా గృహాలు ఇచ్చే బాధ్యత నాదని, ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు మీకు అందించే బాధ్యత నేను తీసుకుంటానని వెల్లడించారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి ఎంపీగా పోటీ చేస్తున్న శ్రీభరత్ ని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను ఇద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఇది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఇది పేద ప్రజల కోసం పనిచేసిన ప్రభుత్వం. పల్లెలు బాగుపడాలన్న.. పేదింటి పిల్లలు పెద్ద చదువులు చదవాలన్న.. రైతన్న రాజు అవ్వాలన్న జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వెంకటరమణపేట, ఎస్.కోటలో ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఒడి, ఆసరా, చేయూత విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, వృద్ధాప్య పింఛన్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేసాం. ఆ సంక్షేమ పథకాలు కొనసాగాలన్న వైయస్సార్ ప్రభుత్వం మళ్లీ రావాలని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేయాలని పిలుపునిచ్చారు. ఇక 3 లక్షల 75 వేల కోట్ల రూపాయలు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా దేశంలో ఏ రాష్ట్రము ఇవ్వని విధంగా ఒక ఆంధ్రప్రదేశ్ లోనే జరిగిందని, ఈ ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. గతంలో ఇదే బడ్జెట్, ఇదే ఆదాయం కానీ మునుపెన్నడు ఈ సంక్షేమం ప్రజలకు జరగలేదని ఎద్దేవాచేశారు. అంటే గత తెలుగు దేశం ప్రభుత్వం ఈ డబ్బును దోచేసిందని ఆరోపించారు.

సూపర్ సిక్స్ మ్యానిఫేస్టోని నమ్మకండి..

తెలుగుదేశం పార్టీ 2014-2019లో ఇచ్చిన మ్యానిఫెస్టో హామీలను

తుంగలో తొక్కిందన్నారు. మళ్లీ సూపర్ సిక్స్ అంటూ మాయ మ్యానిఫెస్టోతో వస్తున్నారని..అటువంటి ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కోరారు. జగనన్న నవరత్నాల కొనసాగింపే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. అలాగే విశాఖ ని పరిపాలన రాజధానిగా చేసుకుందాం. ఉత్తరాంధ్రని అభివృద్ధి దిశగా ముందుకు నడిపిద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి అన్నారు. నన్ను, విశాఖ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మిని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, సర్పంచ్ శివ రామకోటి, ఎంపీటీసీ రాపర్తి రామచంద్రరావు, నాయకులు ఆవాల గోపాలకృష్ణ, వాకాడ సతీష్, సత్యన్నారాయణ, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతులకు తీరని అన్యాయం

ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి ధ్వజం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని ఎన్డీయే కూటమి నెల్లిమర్ల నియోజకవర్గ అభ్యర్థి లోకం నాగ మాధవి అన్నారు. జన విజయయాత్రలో భాగంగా ఎన్డీయే అభ్యర్థి లోకం నాగ మాధవి నెల్లిమర్ల మండలం పెద్ద తరిమి, కొత్తూరు, పల్లిపేట గ్రామాలతో పాటు నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాధవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో తరతరాలుగా వస్తున్న భూములను రైతులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. సదరు చట్టంతో రైతులు తమ భూములను అమ్ముకోలేని దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. అటువంటి దారుణమైన దగాకోరు చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం దొంగచాటుగా తీసుకొచ్చిందని ఆరోపించారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టును పూర్తిచేయలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. ఐదేళ్లలో ఆ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఏ మాత్రం ముందుకు సాగలేదన్నారు. అలాగే తోటపల్లి ప్రాజెక్టు విస్తరణ పనుల ఊసే లేదని విమర్శించారు. దీంతో నెల్లిమర్ల నియోజకవర్గం ఎడారిని తలపిస్తోందని మాధవి ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ ప్రభుత్వ నవరత్నాలు నవ మోసాలుగా రూపాంతరం చెందాయని ఆమె ధ్వజమెత్తారు. ఇదిలా ఉంటే ప్రస్తుత తరుణంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పేదలు నిత్యవసర సరుకులు కొనలేని దౌర్భాగ్య పరిస్థితులు దాపురిం చాయని ధ్వజమెత్తారు. ఏ రాష్ట్రంలోనైనా మొదటగా సంపద సృష్టించి సమాజానికి పంచాలి కానీ మన ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుత ప్రభుత్వము దానికి భిన్నంగా వివిధ కార్యక్రమాలను అమలు చేసిందని ఆరోపించారు. దీంతో రాష్ట్రాభివృద్ధి పాతికేళ్ళు వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో మెరుగైన పాలన ఎన్డీయే కూటమితోనే సాధ్యపడుతుందని మాధవి స్పష్టం చేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో గాజుగ్లాసు గుర్తుపై ఓటువేసి తనను, సైకిల్ గుర్తుపై ఓటువేసి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాధవి కోరారు. కార్యక్రమంలో టీడీపీ విశాఖపట్నం నార్త్ నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, పాండ్రంకి సత్యవతి, నాయకులు లెంక అప్పలనాయుడు, పాండ్రంకి సత్యనారాయణ, నల్లి చంద్రశేఖర్, కాళ్ళ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బంది కేటాయింపు

విశాలాంధ్ర-విజయనగరం: ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందిని కేటాయించారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా, సీతారామ్ జాట్ సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి కలెక్టరేట్ ఎన్ఐసి కేంద్రంలో శనివారం ఈ ప్రక్రియ నిర్వహించారు. చివరి కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు నియమించిన పిఓ లు, ఎపిఓ లు, ఓపిఓ లను కేటాయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఇవిఎంల నోడల్ అధికారి బి.ఉమాశంకర్, ఎన్.ఐ.సి డి.ఐ.ఓ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నన్ను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపిస్తే ఎస్.కోట నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తా

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గేదెల తిరుపతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే (ఇండియా కూటమి) అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి హామీ ఇచ్చారు. ఎస్.కోట పట్టణంలోని మెయిన్ రోడ్డు, మండలంలోని గోపాలపల్లి తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గేదెల తిరుపతి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి నాకు ఎమ్మెల్యేగా గెలిపించండి..చక్కటి అభివృద్ధి చేసి మీతో శభాష్ అనిపించుకోకపోతే జన్మలో రాజకీయాలు ఊసు ఎత్తనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు రెండు ఓట్లు వేసి నన్ను ఎస్.కోట ఎమ్మెల్యేగా, విశాఖ ఎంపీగా సత్యారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను తప్పక అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. చేనేతకు జీఎస్టీని మినహాయింపు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సి ఏ ఏ, ఎన్ఆర్సి, ఎన్ పి ఆర్, యు సి సి చట్టాలను రద్దు చేస్తామని తెలిపారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు, రైతు పెట్టుబడి మీద 50 శాతము లాభంతో మద్దతు ధర, ఉపాధి హామీ కూలీకి రోజుకు కనీసం రూ.400లు వేతనం, వృద్ధులకు, వితంతువులకు రూ.4,000 పెన్షన్, వికలాంగులకు 6000రూ. పెన్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం, ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారంటీతో తదితర పథకాలను వెనువెంటనే అమలు చేస్తామని ఎస్.కోట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గేదెల తిరుపతి వివరించారు. ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పదాల మణిబాబు, హెచ్. సన్యాసిరావు (నానాజి), వీరభద్రరావు, మెంటాడ అప్పారావు, కొత్తవలస నుంచి సన్యాసిపాత్రుడు, గోకేడ సత్యారావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు, మండల కార్యదర్శి కండిపల్లి భీముడు, సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్డీఏ బొబ్బిలి కూటమి అభ్యర్థి బేబీ నాయన ప్రచారం

విశాలాంధ్ర-రామభద్రపురం : ఒక అవకాశం ఇచ్చి చూడండి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని బొబ్బిలి ఎన్డిఏ కూటమి అభ్యర్థి బేబీ నాయన అన్నారు. శనివారము తారాపురం, కొట్టక్కి, చివరి రోజు మధ్యాహ్నం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తారాపురం గ్రామంలో బేబీ నాయన కు సర్పంచ్ బి.రవణమ్మ,, ఎంపీటీసీ, బి, సునీత, టిడిపి నాయకులు బి సీతారామ, ఘనంగా పుష్ప గుచ్ఛములతో స్వాగతం పలికారు. అనంతరం భారీ జన సందోహం మధ్య గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామాలయం వద్ద మెయిన్ రోడ్ లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ఎంపీ అభ్యర్థి కలి శెట్టి అప్పలనాయుడు ను, ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయనను అఖండ మెజార్టీతో గెలిపించాలని తారాపురంలో అధికార పార్టీ నాయకులకు దడ పుట్టే లాగా సైకిల్ పై ఓటింగ్ వేయాలని కోరారు. గ్రామ సమస్యలు గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని వాటన్నింటినీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి, ముచ్చర్ల వలస సర్పంచ్ శంకర్రావు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

ఎన్నికల సందర్బంగా మద్యం షాపులు సీజ్

విశాలాంధ్ర-మెరకముడిదాం: ఈ నెల 13న ఎన్నికలు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో మండలంలో నిబంధనలకు విరుద్దంగా వున్న కొన్ని మద్యం షాపుల ను శనివారం సాయం త్రం చీపురుపల్లి ఎక్సైజ్ శాఖ సిబ్బంది సీజ్ చేయటం జరిగింది. అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆదేశాలు మేర కు మద్యం షాపులను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేయటంతో పాటు నోటీసులను కూడా అతికించారు. ఎన్నికలు పోలింగ్ అనంతరం షాపులను తెరవనున్నారు. మండలంలో వున్న గర్భాం, మెరకముడిదాం, ఉత్తరావల్లి మద్యం షాపులను సీజ్ చేయటం జరిగింది.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి : మే 13వ తేదీ సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా ఇమిడి నాగార్జున విజయ నగరం పార్లమెంటు అభ్యర్థిగా కలిసేటి అప్పలనాయుడు ను భారీ మెజార్టీతో గెలిపించాలని అలాగే విజయనగరం కోటమ్మ అభ్యర్థి అతిథి గజపతిరాజు, ఢిల్లీమర్లకోట అభ్యర్థి లోకం మాధవి చర్ల కోటమ్మ అభ్యర్థి ఈశ్వరరావు గజపతినగరం కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు రాజాంకోటమే అభ్యర్థి కొండ్రు మురళీమోహన్ బొబ్బిలి కూటమి అభ్యర్థి బేబీ నాయనలను అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటు చేశాను కొందరు సహకరించాల నీ తెలుగుదేశం పార్టీ స్టార్ క్యాంపైనర్ విజయనగరం పార్లమెంటరీ పార్టీ ఇంచార్జ్ కిమిడి నాగార్జున పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రాక్షస ప్రభుత్వాన్ని దారి మీ తరిమి కొట్టాలని ఆయన అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యకర్తలు అప్రమత్తంగా అపోహలకు, మనస్పర్థ లకు గురికాకుండా కూటమి బలపర్చిన అభ్యర్థుల విజయానికి కృషి చెయ్యండి. ఉదయం 7 గంటల నుండి ఓటర్ల కు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించేందుకు కార్యకర్తలు కృషిచేయాలన్నారు. అవినీతి ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించనున్నారని ఆయన అన్నారు. జూన్ 4న ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఏర్పాటు కానున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రజా వంచన ప్రభుత్వాన్ని కోలదూసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయి

వైస్ ఎంపీపీ పతివాడ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైసిపిని సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ వెల్లడించారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో సర్పంచి పతివాడ అప్పన్న ఆధ్వర్యంలో వైసిపి ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ కులమతాలు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. కూటమి అభ్యర్థి విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తారని అవి తీసుకుని వైసిపికి ఓటు వేయాలని సూచించారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో వైసిపి తథ్యమన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మొయిద సూరిబాబు, పతివాడ అప్పారావు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో 9 అసెంబ్లీ స్థానాలు కైవసం

ఎమ్మెల్సీ సురేష్ బాబు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఉమ్మడి విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ స్థానాలను వైసిపి కైవశం చేసుకుంటుందని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు వెల్లడించారు. నెల్లిమర్ల మండలం మొయిదలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తానని చెప్పారు. ఎప్పుడు ఎన్నికల వస్తాయా ఓటు ద్వారా జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకుందామని ప్రజలు చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు వైసిపికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి పథకాలు అందించారని చెప్పారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా శతశాతం హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపిని గద్దెనెక్కించాలని కోరారు.

సంపత్ వినాయక ఆలయాన్ని సందర్శించుకున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని మండపం జంక్షన్ వద్ద కూరెళ్ల వారి వీధిలో వేంచేసి యున్న సంపత్ వినాయక ఆలయాన్ని డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ ధర్మకర్త యడ్ల పైడిరాజు,వేద పండితులు పూర్ణకంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ ధర్మకర్త యడ్ల పైడిరాజు కోలగట్లను ఉచిత రీతిన సత్కరించి సంపత్ వినాయక చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చి, విఘ్నాలను తొలగించే సంపత్ వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలన్నారు. ఈనెల 13వ తేదీన జరుగునున్న ఎన్నికలలో తమ విజయానికి సంపత్ వినాయక ఆశీస్సులు పొందేందుకై దర్శనానికి వచ్చామన్నారు.

ఎన్నికల విధులకు ఎన్సీసి, ఎన్ఎస్ఎస్ , వాలంటరీ సేవలు వినియోగించుకొండి : ఎస్పీ దీపాక పాటిల్



విశాలాంధ్ర-బొబ్బిలి : అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్సిసి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు పోలింగు కేంద్రాలు వద్ద, రూట్ మొబైల్స్ వారు నిర్వహించాల్సిన బందోబస్తు విధులు, భద్రత పై జిల్లా ఎస్పీ ఎం.దీపిక, దిశా నిర్దేశం చేసారు. ఎన్నికల విధుల్లో ఎటువంటి అలసత్వం వద్దని, పార్టీలకు అతీతంగా విధులు నిర్వహించాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్లు మినహా ఇంకెవ్వరూ ఉండకుండా చూడాలని, 200 మీటర్లు దూరంలోనే ఓటర్ల వాహనాలను నిలిపి వేయాలని, ప్రశాంతయితంగా ఎన్నికల నిర్వహణకు కృతనిశ్చయంతో పని చేయాలని, ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎస్పీ పి.శ్రీనివాసరావు, సిఐలు ఎం.నాగేశ్వరరావు , ఎస్.తిరుమలరావు , పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

రిసెప్షన్ కేంద్రాల్లో ముమ్మర ఏర్పాట్లు

పర్యవేక్షించిన కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ పూర్తయిన అనంతరం జిల్లాలో వివిధ అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి ఎన్నికల సిబ్బంది తీసుకువచ్చే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించేందుకు జిల్లా కేంద్రంలో ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో అన్ని నియోజక వర్గాల ఇ.వి.ఎం.లు భద్రపరిచేందుకు, ఓట్లు లెక్కింపు కోసం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి ఆదేశాల మేరకు లెండి ఇంజనీరింగ్ కళాశాల, జె.ఎన్.టీ.యు.- జి.వి. ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. లెండి ఇంజనీరింగ్ కళాశాలలో రాజాం, నెల్లిమర్ల, చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల స్ట్రాంగ్ రూంలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లు జరుగుతున్నాయి. జె.ఎన్.టీ.యు.లో విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాల ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రెండు ప్రదేశాల్లో రోడ్లు భవనాల శాఖ ఎస్.ఇ. విజయరత్నం ఆధ్వర్యంలో రిసెప్షన్ కేంద్రాల కోసం ప్రత్యేక జర్మన్ హేంగర్ లను ఏర్పాటు చేసి వర్షంలో కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో నియోజకవర్గానికి పది సాధారణ కౌంటర్ లు ఏర్పాటు చేసి రిసెప్షన్ కేంద్రాలకు మెటీరియల్, ఇ.వి.ఎం.లు, ఇతర సామాగ్రి తీసుకువచ్చే ఎన్నికల సిబ్బంది నుంచి త్వరగా స్వీకరించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా కేంద్రాలకు చేరుకొనే సిబ్బంది రిసెప్షన్ కేంద్రాల్లో మెటీరియల్ అప్పగించిన అనంతరం రాత్రి భోజనం చేసి వెళ్లేందుకు వీలుగా జె.ఎన్.టీ.యు. కేంద్రంలో 10 నుంచి 12 వేల మందికి సరిపడేలా భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికోసం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు జరుగుతున్నాయి. వివిధ నియోజక వర్గాల నుంచి వచ్చిన సిబ్బందికి అవసరమైన సిబ్బందికి సమాచారం ఇచ్చేందుకు హెల్ప్ డెస్క్ లు కూడా ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఒకేసారి వచ్చినపుడు వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. జె.ఎన్.టీ.యు., లెండి ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి శనివారం పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బంది నుంచి మెటీరియల్ ను త్వరగా స్వీకరించే విధంగా ఏర్పాట్లు వుండాలని సూచించారు. అన్ని నియోజక వర్గాల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి ఏర్పాట్లపై ఆరా తీశారు. పర్యటనలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ట్రైనీ సహాయ కలెక్టర్ సహాదిత్ వెంకట్ త్రివినాగ్, డి.ఆర్.ఓ ఎస్.డి.అనిత, మెప్మా పి.డి. సుధాకర్, జెడ్.పి. సి.ఇ.ఓ. శ్రీధర్ రాజా, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్.ఇ. విజయరత్నం తదితరులు ఉన్నారు.

లోకం మాధవికి ఒక్క అవకాశం ఇవ్వండి

పిన్నింటి వాసు

విశాలాంధ్ర-డెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధి చెందాలి అంటే కూటమి పార్టీ అభ్యర్థి లోకం మాధవి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని బిజెపి జనరల్ సెక్రటరీ పిన్నింటి వాసు అన్నారు ఎన్నికల ప్రచారంలో చివరి రోజు అయిన శనివారం ఆయన జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ కార్యకర్తలకు ఓటర్లకు ప్రజలకు లోకం నాగ మాధవి దంపతులు కన్న కలలను మనం సహకారం చేయాలంటే మాధవి ని గెలిపించి అసెంబ్లీ కి పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడితే ఆ ప్రభుత్వంలో మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంటుంది, కూటమి అధికారంలోకి వస్తే కూటం అభ్యర్థి గెలిపించుకుంటే ఆమెకు ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంటుంది . అలాంటి పరిస్థితి ఎదురైతే మన రాష్ట్రం యువతరానికి అనేక పరిశ్రమలను తీసుకొచ్చి ఉపాధి అవకాశాలను కల్పించే అవకాశం ఉంటుంది . కాబట్టి మిత్రులారా మన మాధవమ్మ ను గెలిపించుకుంటే మన నెల్లిమర్ల నియోజకవర్గం తో పాటు మన రాష్ట్రానికి కూడా మనం మేలు చేసిన వాళ్ళం అందుకని ఈ 24 గంటల సమయాన్ని మనం పోల్ మేనేజ్మెంట్ లో వాడుకొని ఎక్కడ అశ్రద్ధ చేయకుండా ప్రతి ఓటుని ఓడిసి పట్టుకొని గాజు గ్లాస్ గుర్తుపై వేయించగలిగితే మన నెల్లిమర్ల నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో ఒక చరిత్రను లిఖిస్తుంది . అందుకని మనకి ఎటువంటి చిన్న చిన్న సమస్యలు ఎదురైనా పక్కన పెట్టి ఒక లక్ష్యం కోసం కలిసి పనిచేసి మనం విజయం సాధిస్తే మన రాష్ట్ర యువతరానికే మేలు చేసిన వాళ్ళం అవుతాం. దయచేసి అందరూ అర్థం చేసుకుంటారని. మనం చాలా ఎలక్షన్లు చూసి ఉంటాం. చాలామంది నాయకుల్ని చూసి ఉంటాం, కానీ ఈ ఎలక్షన్లో ఒక లక్ష్యం కోసం పోరాడుతున్న కూటమి మనది, మన నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి మన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న లోకం నాగ మాధవి ఒక గొప్ప ఆశయంతో లక్ష్యంతో పోటీ చేస్తున్నారు.. మన నియోజకవర్గాన్ని గొప్ప మోడల్ నియోజకవర్గంగా తయారు చేయడానికి కలలుకుంటున్నారు.. ఆ కల నెరవేరాలంటే మనందరం మరింత శ్రమించాలి. ఎందుకంటే వైసిపి నాయకులు నదులను కొల్లగొట్టి ఇసుకను దోచేశారు, కొండలని తవ్వేసి ప్రకృతిని సర్వనాశనం చేసేసారు ఇంకా ఎక్కడికక్కడ భూ కబ్జాలు ప్రజాధనం దోపిడీ చేసి కోట్లు సంపాదించుకున్నారు మన యువతరానికి ఉద్యోగ అవకాశాలు లేవు . యువతరానికి మత్తు పదార్థాలు అలవాటు చేసి విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి యువతరం భవిష్యత్తును నాశనం చేసేసారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక గేమ్ చేంజర్ లాగా, ఒక టార్చ్ బేరర్ గా కమ్ముకున్న చీకట్లను చీల్చుకున్న ఒక కాంతి కిరణంగా. లోకం నాగమాధవి ముందుకు వచ్చి పోటీకి దిగి గెలుపు దిశగా దూసుకుపోతున్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతా

డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అన్నివర్గాల ప్రజల మద్దతుతో శాసనసభ్యునిగా ఎన్నికై సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. ఈరోజు పెద్ద మార్కెట్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొ న్నారు. మార్కెట్లో ఉన్న వర్తకులు, పళ్ళు కూరగాయల అమ్మకందారులను కలుసుకొని తనకు మద్దతుగా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన రాకను పురస్కరించుకుని గంటస్తంభం వద్ద వర్తకులందరూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ 2019లో తనను శానసనసభ్యునిగా ఎన్నుకున్న ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించి నగరంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టానని అన్నారు. పార్కులను సుందరీకరించామని, రహదా రులు విస్తరించి సౌకర్యవంతంగా తీర్చిదిద్దామని, ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేశామని, నగర సుంద రీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. మరోసారి శాసనసభ్యునిగా అవకాశాన్నిస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. చేసేది ఏమీలేక, చెప్పేది చేయలేక తెలుగుదేశం పార్టీ నాయకులు తనపై ఆరోపణలు చేయడం హాస్యాస్ప దంగా ఉందన్నారు. చేసిన అభివృద్ధిని చూపి తాము ఓట్లను అభ్యర్థిస్తున్నామని, కానీ తెలుగుదేశం పార్టీ తమపై ఆరోపణలు చేస్తూ ఓట్లను అడగడం విడ్డూరంగా ఉందన్నారు. మార్కెట్ ప్రాంతంలో రకరకాల వర్తకులు ఉన్నారని వారంతా కలిసి తనకు మద్దతుగా నిలిచి సంఘీభావం తెలపడం ఆనందం గా ఉందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలను తెలుసుకొని మౌలిక అవసరాలను గుర్తించి నిధులు తెప్పించి ఆయా సదుపాయాలు కల్పించామన్నారు. తమ అధికారం చేపట్టే వరకు నగరంలో తీవ్ర నీటి ఎద్దడి ప్రజలు ఎదుర్కొనే వారన్నారు. సమస్య తీవ్రతను గుర్తించి ప్రణాళిక బద్ధంగా వ్యూహరచన చేసి తాగునీటి పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. దాని ఫలితంగానే నేడు రోజు విడిచి రోజు నీటి పంపిణీ జరుగుతోందన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బందులు పడిన సంఘటన లేకపోవడం గమనించాలని అన్నారు. ప్రతిపక్షాలు సైతం ఖాళీ బిందెలతో ప్రదర్శనలు కూడా చేయకపోవడం బట్టి నీటి పంపిణీ సక్రమ నిర్వహణకు నిదర్శనమని అన్నారు. విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నగరంలో 7 అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. వాటిలో ఐదు ఇప్పటికే ప్రారంభిం చడం కూడా జరిగిందన్నారు. ఆయా ఆసుపత్రులలో ఉచిత వైద్యంతో పాటు మందులను ఉచితంగానే అందిస్తూ అవసరమైన శాస్త్ర చికిత్సలు కూడా చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు సర్వజన ఆసుపత్రిని సంస్కరించామని చెప్పారు.జేఎన్ టియు ను విశ్వవిద్యాలయం గా ఏర్పాటుకు కృషి చేసామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటయిందన్నారు. పేదవర్గాలు ఆరోగ్యపరంగా సామాజికంగా బాగుండాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని అన్నారు. అందుకు తగ్గట్టుగానే ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించారన్నారు.ఆరోగ్య సురక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పేదవారి ముంగిటికే వైద్యాన్ని తీసుకొచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను ఆదుకునే దిశగా ఆయన పాలన సాగిందన్నారు. అందుకే శాసనసభ్యునిగా ఆయన నేతృత్వంలో ఉండడాన్ని తాము గర్వపడుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పుకునేది ఏమీ లేక తనపై ప్రతిపక్షం నాయకులు చెడుగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అయితే సామాన్య కార్యకర్తగా మొదలుపెట్టిన రాజకీయ జీవితంలో అందరినీ కలుపుకొని ఆప్యాయత, అనురాగాలను పంచుకొని ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకోవడం వల్లే అందరి అభిమాన పాత్రుడిగా ప్రజల మధ్యన నిలిచానని గుర్తు చేశారు. తనపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని తెలుగుదేశం నాయకులు గ్రహించాలన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచిస్తున్నారన్నారు. అందుకే ఈసారి ఎన్నికలలో తనకు సంపూర్ణ మద్దతు లభిస్తుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీన జరుగునున్న ఎన్నికలలో పార్లమెంట్ సభ్యులుగా బెల్లాన చంద్రశేఖర్ ను, శాసనసభ్యులుగా తనను గెలిపించాలని మరోసారి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుజ్జుల నారాయణరావు, ఎం కె బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే రాష్ట్ర భవిష్యత్తు

కాంగ్రెస్ అభ్యర్థి సుంకరి సతీష్‌కుమార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కాంగ్రెస్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు అని విజయనగరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సుంకరి సతీష్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది ఈ బైక్ ర్యాలీ పట్టణ పరిధిలోని అంబేద్క విగ్రహం బాలాజీ జంక్షన్ నుండి కోటమీదుగా ,గంటస్తంభం ,రైల్వే స్టేషన్ రోడ్డు మీదగా, ఆర్టీసీ కాంప్లెక్స మీదుగా, కార్యాలయంకు రావడం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదల బతుకు బాగుంటుందని అన్నారు. ప్రత్యేకించి రైతులకు రుణమాఫీ ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారెంటీ ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇల్లు నిర్మాణం ఉచిత కేజీ టు పీజీ విద్య ఉపాధి హామీ కూలికి రోజుకు కనీసం 400 రూపాయలు వేతనం వచ్చే విధంగా చూడడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వృద్ధులకు వితంతువులకు నెలకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ చేయడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ద్వారా 30 లక్షల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రెండు లక్షల 25 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రతి రైతు పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందన్నారు .రైతే రాజు అన్న పదానికి నిర్వచనం గా ప్రతి సంవత్సరం రైతుకు రుణమాఫీ కింద రెండు లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ,నెల్లిమర్ల నియోజకవర్గం అభ్యర్థి సరగడ రమేష్ కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది

ఆశయ రూరల్ లైబ్రరీ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి హైస్కూలు క్రీడా మైదానంలో ఆవరణలో ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంచార గ్రంథాలయం ఏర్పాటు జరిగింది. వేసవి శిక్షణ తరగతులు వచ్చిన విద్యార్థులకు కథలు పుస్తకాలు పంపిణీ పుస్తక పఠనం పై అవగాహన సదస్సు నిర్వహణ. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయంగా మర్చుకోవాలని ప్రతి ఊరు లో గ్రంథాలయాలు ఏర్పాటుచేయాలని పుస్తక పఠనం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. మేధస్సు సక్రమంగా పని చేసి ఆలోచనలు నియంత్రించేందుకు పఠనం దోహదం చేస్తుంది. అనవసర ఆలోచనల్ని నియంత్రించి శారీరక ఆరోగ్యం చేకూరుస్తుంది. ఒత్తిడి నుండి విముక్తి చెందాలంటే, రాత్రి పడుకోబోయే ముందు సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు చదివడం మంచిది. గాడ నిద్రపట్టి శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుంది. అలాగే ఏకాగ్రత చేకూరి ఒంటరితనాన్ని దూరం చేస్తుంది. అని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ కళ్యాణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మరొక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టే దమ్మున్న సీఎం జగన్

సీనియర్ నాయకుడు సాంబరాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మరొక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టే దమ్మున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తిరుమలరాజు సాంబరాజు అన్నారు. ఎస్.కోట మండలం, పెదఖండపల్లిలో శుక్రవారం రాత్రి వైఎస్సార్సీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబరాజు మాట్లాడుతూ అందరూ ఆలోచించి అర్హు లైన పేదలకు సంక్షేమ పథకాలను అందించిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కడుబండి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ లక్ష్మిని రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఇద్దరినీ గెలిపించాలని కోరారు. కరోనా కష్టకాలంలో కూడా పేదవాడి సంక్షేమాన్ని ఎప్పుడూ వాయిదా వేయలేదని గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ నేత కృష్ణంరాజు, పెదకందేపల్లి నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అడుగడుగునా వైఎస్సార్సీపీ నాయకులకు స్థానిక మహిళలు మంగళహారతులు ఇచ్చారు.

ఓటర్ జాబితాలో మీ ఓటు గల్లంతైనా చాలంజ్ ఓటు ను తీసుకోవచ్చు

విశాలాంధ్ర-వంగర : ఈ నెల 13 న జరగ నున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలక్షన్స్ లోగ్రామాల్లో గల అర్హులైనఓటర్లు పోలింగ్ బూత్ కి వెళ్లేసరికి అక్కడ మీ ఓటు లేకపోయినా, ఓటర్ లిస్ట్ లో మీ పేరు గల్లంతైనా, మీ ఓటరుకార్డు, ఆధార్ కార్డు చూపించి చాలంజ్ ఓటు ను వేయవచ్చును. సెక్షన్ 49ఏ కింద చాలంజి ఓటును ఆ బూత్‌లోగల ఎన్నికల అధికారిని అడిగి ఓటు ను వినియోగించే అవకాశంఉంది. మీ ఓటు అప్పటికే వేరే ఎవరైనా వేసేసినట్లయితే, ధైర్యంగా టెండర్ ఓటును అడిగి తీసుకొనే వీలుంటుంది. ఏ బూత్ లో అయినా 14% దాటి "టెండర్ ఓట్లు" పోలైతే, అక్కడ రీ-పోలింగ్ జరుగుతుంది. ఈ మెసేజ్ రానున్న 2024 ఎలక్షన్ల సమయానికి అందరికీ తెలుసుకోవలసిన అవసరం ఎంతైనాఉంది. అంతే కాక ఎలక్షన్ బూత్ స్లిప్‌లు మీకు అందజేసిన ఓటర్ స్లిప్పులను 1950కి ఎస్ఎంఎస్ చేసి ఈ సీఐ (మీ ఓటరు ఐడి) మీకు 15 సెకన్లలో ఎలక్షన్ బూత్ స్లిప్ వస్తుంది. దీనిని స్లిప్పులు లేనివారు వినియోగించుకోవచ్చును.

ద్వారపూడి లో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: స్నేహితుల పుట్టినరోజు అంటే ఈ రోజుల్లో మామూలుగా ఉండదు. ఎంతో హంగామా ఉంటుంది. అయితే ఈ స్నేహంలో కూడా కొందరు మంచివాళ్లు ఉంటే మరికొందరు అవసరానికి ఉపయోగించుకునేవారు సైతం ఉంటారు. స్నేహం అంటే చిరకాలం ఉండేదని... చనిపోయిన తర్వాత కూడా వారి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకోవడమేనని చాలా సార్లు చదివాం. విన్నాం. అది నిజమని నిరూపించారు విజయనగరం మండలం ద్వారపూడి బీసీ కాలనీకి చెందిన స్నేహితులు. ఆల్తి శేఖర్. ఆయన మంచి యాక్టివ్‌గా ఉంటారు. ఎవరికి అపద వచ్చినా అండగా నిలుస్తాడు. ఇక స్నేహితులపై ఈగ వాలినా తట్టుకోలేడు. ఇక రాజకీయాల విషయానికి వస్తే చాలా దూకుడుగా ఉంటాడు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం.. తనను నమ్మిన వాళ్ల కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడతాడు. అలా ఆల్తి శేఖర్ ఎంతోమంది ఆప్తులను సంపాదించుకున్నాడు. అయితే మూడేళ్ళ క్రితం స్నేహితులతో కలిసి పిక్‌నిక్‌కి వెళ్లాడు. అయితే విశాఖలోని గీతం యూనివర్సిటీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. భౌతికంగా ఆల్తిశేఖర్ దూరమైనప్పటికీ తమ మనసులోనే ఇప్పటికీ ఎప్పటికీ ఉండిపోతారని వారి స్నేహితులు నిరూపించారు. ఈనెల 11న ఆల్తిశేఖర్ 28వ జయంత సందర్భంగా స్నేహితులు పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. చలివేంద్రం ఏర్పాటు చేశారు. బతికి ఉన్నప్పుడే స్నేహితులను పట్టించుకోని రోజులు ఇవి. అయితే బీసీ కాలనీకి చెందిన యువత అందుకు భిన్నంగా వ్యవహరించారు. చనిపోయినప్పటికీ తమ స్నేహితుడి జయంతి రోజున చలివేంద్రం ఏర్పాటు చేయ్యటం తో పాటు మజ్జిగ పంపిణీ చేసి ఆల్తిశేఖర్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. బీసీ కాలనీకి చెందిన యువత చేసిన ఈ పనికి అంతా అభినందనలందిస్తున్నారు.